


మెడికో అబ్రాడ్ ఆధ్వర్యంలో చైనాలో ఎం బిబి ఎస్ చదవ గోరే విద్యార్థులకు నిర్వహించిన అవగాహన శిబిరంలో పాల్గొన్న చైనా యూనివర్శిటీ ప్రతినిధులు

# విదేశాలల్లో ఎంబిబిఎస్ చదవాలనుకునే విద్యార్థులకు అవగాహన శిబిరం

ఖైరతాబాద్, జూలై 30 (ఆన్‌లైన్): విదేశాలలో ఎంబిబిఎస్ చదవాలనే విద్యార్థులకు మెడికో అబ్రాడ్ అన్నివసతులు కల్పిస్తుందని ఢిల్లీలో ఆంధ్రప్రదేశ్ ప్రతినిధి మల్లు రవి అన్నారు. లకిఫూల్‌లోని హోటల్ ద్వారకాలో మెడికో అబ్రాడ్ ఆధ్వర్యంలో చైనాలో ఎంబిబిఎస్ చదవగోరే విద్యార్థులకు తల్లి దండ్రులకు అవగాహన శిబిరం జరిగింది. చైనాలోని డాలియన్ మెడికల్ యూనివర్శిటీ, జింఝో యూనివనివర్శిటీలకుచెందిన అధికారులు విద్యార్థులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో మల్లు రవి మాట్లాడుతూ విదేశాల్లో చదువు తున్న విద్యార్థులకు ఏవైనా ఇబ్బందులు ఉన్నట్లయితే వాటిని కేంద్రంతో చర్చించి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. సంస్థ నిర్వాహకులు రాజారామ్ మాట్లాడుతూ 2003 నుంచి చాలామంది విద్యార్థులు చైనాలో వైద్యవిద్యను అభ్యసించేలా కృషి చేశారు. కార్యక్రమంలో డాలియన్ యూనివర్సిటి అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసర్ సి.జి.కిట్టి, జంఝూ మెడికల్ యూనివర్సిటీ డైరెక్టర్ మెంగ్‌జీ తదితరులు పాల్గొన్నారు.